క్లుప్తంగా

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



తల్వార్ చేతబట్టి జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో నాయకులు

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, బంధు మిత్రుల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. ఎంఆర్ఆర్ యువసేన ఆధ్వర్యంలో బూడిద రాఘవేందర్‌రెడ్డి, మంఖాల కరుణాకర్, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు భూపతిగాళ్ల మహిపాల్ గుర్రపు బండిలో ఊరేగించి, శాంతికి ప్రతిరూపమైన పావురాలను ఎగురువేయించారు. అనంతరం దుర్గ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 25 కేజీల కేక్‌ను ఎమ్మెల్యే చేత కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు గురునాథ్‌రెడ్డి, పాండురంగారెడ్డి, పొట్టి అయిలయ్య, రవీందర్‌రెడ్డి, తాళ్ల బాలశివుడు, కోడూరి రమేష్ తదితరులు పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

సీఎం సహాయ నిధి వరం



చెక్కులు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మాడ్గుల: మెరుగైన చికిత్స కోసం సీఎం సహాయనిధి వరమని మండల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మాడ్గుల మండలానికి చెందిన బాధితులకు మంజూరైన చెక్కులను వారు పంపిణీ చేశారు. రావిరాల యశోదకు రూ.60,000, అన్నపాక శ్రీనివాస్‌కు రూ.18,000, దేరంగుల అలివేలు రూ.22,500 ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి బాధిత కుటుంబబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మిద్దె రాములు, జంగయ్యగౌడ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన నిత్యశ్రీ



కుటుంబ సభ్యులతో నిత్యశ్రీ

తలకొండపల్లి: వీరన్నపల్లికి చెందిన ఆవుల నిత్యశ్రీ ఇటీవల వెలువడిన నీట్ ఫలితాల్లో 450 ర్యాంక్‌తో మంచిర్యాల మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆమెను అభినందించి మాట్లాడారు. వైద్య విద్యలో రాణించి, తను కోరుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హైమావతి, లింగం గౌడ్, నరేష్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



చంద్రధనలో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తదితరులు

తలకొండపల్లి: ప్రతీ ఒక్కరికి ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని చంద్రధనలో దుర్గామాత మందిరంలో ప్రతిష్ఠించిన దుర్గాదేవికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు సాదారంగా ఆహ్వానించి ఎమ్మెల్యేను శాలువా కప్పి సన్మానించారు. వేద పండితులు వేద ఆశీర్వాదములు, తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు రాములు, రాజేందర్‌రెడ్డి, రాఘువేందర్, శంకర్‌రెడ్డి, రవి, ఉదయ్, భాను, నరేందర్, శంకర్, మహేష్, అభిలాష్ రెడ్డి, చిత్తరంజన్, అయ్యప్ప, శ్రీరామ్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.



కందుకూరు చౌరస్తాలో జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న భక్తులు



కందుకూరులో రావణ దహనంలో పాల్గొన్న ప్రజలు

ఘనంగా విజయదశమి వేడుకలు

కందుకూరు: మండల పరిధిలో దసరా పండుగను శనివారం ఘనంగా జరుపుకున్నారు. పండుగ సందర్భంగా సాయంత్రం ఆయా గ్రామాల్లోని శమీ వృక్షానికి ప్రత్యేకంగా పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఒకరికొకరూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రావణాసురుడి దహనం చేశారు. దీంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.

మీర్‌పేటలో..

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ పరిధిలో దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లెలగూడ మత్స్యావతార వేంకటేశ్వరస్వామి దేవాలయంలో వేడుకల్లో భాగంగా ఆలయ ఆవరణలో రావణ దహనం నిర్వహించారు. వేడుకలకు ఈఓ శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ బొక్క రాజేందర్‌రెడ్డి, ఫ్లోర్‌లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, మాజీ ధర్మకర్తలు యాదగిరి ముదిరాజ్, జ్ఞానేశ్వరచారి, పోరెడ్డి భాస్కర్‌రెడ్డి, అర్కల కామేష్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

మీర్‌పేట బురుజు వద్ద..

మీర్‌పేట పాత గ్రామంలోని బురుజు వద్ద దసరా వేడుకలను వైభవంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ధ్వజారోహణం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్‌రెడ్డి, గ్రామస్తులు పల్లె పాండుగౌడ్, కీసర గోవర్ధన్‌రెడ్డి, పల్లె జంగయ్యగౌడ్, సాయినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.



మీర్‌పేట: బురుజు వద్ద దసరా వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, గ్రామస్తులు

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు..

మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిని మీర్‌పేట జిల్లెలగూడకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆదివారం మీర్‌పేటలోని క్యాంపు కార్యాలయంలో కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సిద్దాల లావణ్య, మేకల బొక్క రాజేందర్‌రెడ్డి, అర్కల భూపాల్‌రెడ్డి, బాల్‌రాజ్, అర్కల కామేశ్‌రెడ్డి, సిద్దాల బీరప్ప, దీప్‌లాల్‌చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.



మీర్‌పేట: జిల్లెలగూడ వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో రావణ దహనం



మీర్‌పేట: ఎమ్మెల్యే సబితారెడ్డికి పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ఎమ్మెల్యేను కలిసిన చేవెళ్ల నాయకులు



ఎమ్మెల్యే సబితారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

చేవెళ్ల: మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డిని మండల బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం ఉదయం ఆమె నివాసంలో కలిసి జమ్మి పెట్టి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆమెను కలిసిన వారిలో డీసీఎంఎస్ చైర్మన్ పి.కృష్ణారెడ్డి, మండల నాయకులు ప్రభాకర్, మాదవ్‌రెడ్డి, ఎల్లయ్య, నరేందర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, గని, రాంప్రసాద్, తదితరులు ఉన్నారు.

మాజీ మంత్రి సబితారెడ్డికి శుభాకాంక్షలు

మొయినాబాద్: మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డికి ఆదివారం మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు నగరంలోని ఆమె నివాసంలో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆమెను కలిసిన వారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొత్త నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ కొత్త మాణిక్‌రెడ్డి, నాయకులు అంజయ్యగౌడ్, రాజు, రాములు తదితరులు ఉన్నారు.

అందరూ సుఖసంతోషాలతో ఉండాలి

మొయినాబాద్‌రూరల్: దసరా ఉత్సవాలు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. విజయ దశమిని పురస్కరించుకొని ఆదివారం మండల పరిధిలోని అజీజ్‌నగర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కొత్త మాణిక్‌రెడ్డి, నర్సింహారెడ్డి గ్రామస్తులతో కలిసి మాజీ మంత్రికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఎన్కెపల్లి గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు అమర్‌నాథ్‌రెడ్డికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

కొట్టుకుపోయిన రహదారి

- నందిగామ నుంచి వీర్లపల్లి వెళ్లే వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు
- తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని వినతి
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



నందిగామ నుంచి వీర్లపల్లికి వెళ్లే రహదారి ఇలా..

నందిగామ: మండల కేంద్రమైన నందిగామ నుంచి వీర్లపల్లికి వెళ్లే రహదారిలోని వాగుపై ఉన్న రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తెగిపోయింది. నెలరోజుల నుంచి రహదారి మీదుగా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో నందిగామ నుంచి వీర్లపల్లికి వెళ్లాలన్నా, రావాలన్నా అప్పారెడ్డిగూడ, చంద్రాయన్‌గూడ చౌరస్తా మీదుగా వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. వీర్లపల్లి నుంచి నందిగామకు రావాలంటే సుమారు 4కిలో మీటర్ల దూరం ఉంది. కానీ ప్రస్తుతం రోడ్డు కొట్టుకుపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తడంతో అప్పారెడ్డిగూడ, చంద్రాయన్‌గూడ చౌరస్తా మీదుగా వెళ్లేందుకు సుమారు 8కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోంది. నెలరోజులుగా రోడ్డు తెగిపోయి వాహనాల రాకపోకలు నిలిచిపోయినా కూడా సంబంధిత అధికారులు ఏ మాత్రం పట్టించుకోలేకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం తాత్కాలిక మరమ్మతులైన చేయించలేకపోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆ రోడ్డుకు మరమ్మతులు చేయించాలని స్థానికులు డిమాండ్ చేశారు.

మైసిగండి ఆలయంలో పూజలు

కడ్తాల్: మైసిగండి గ్రామంలో మైసమ్మ దేవతను శని, ఆదివారాల్లో భక్తులు వేలాదిగా దర్శించుకుని పూజలు నిర్వహించారు. విజయదశమి పర్వదినం కావడంతో భక్తులు జిల్లా నుంచే కాకుండా సమీప జిల్లాల నుంచి పెద్ద ఎత్తున్న తరలివచ్చి మైసమ్మతల్లిని దర్శించుకున్నారు. సంప్రదాయం ప్రకారం ప్రతి ఏడాది విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని పీసీసీ సభ్యుడు, మైసిగండి గ్రామానికి చెందిన అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, పద్మశ్రీ, లక్ష్మమ్మ, కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, పాలభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫలనీశ్‌గౌడ్, సుగంధ్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, యాటగీత, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, రమణారెడ్డి భాస్కర్‌నాయక్, అరుణ్‌కుమార్, జవహర్‌లాల్, చేగూరి వెంకటేశ్, నారాయణ, శేఖర్‌గౌడ్, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మైసిగండి అమ్మవారి పూజలో భక్తులు

ఉద్యమకారుల కృషి మరువలేనిది



యాదయ్యను సన్మానించి దుస్తులు అందజేస్తున్న ముదిరెడ్డి కోదండరెడ్డి

రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

యాచారం: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారుల పోరాటం, కృషి మరువలేనిదని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండరెడ్డి పేర్కొన్నారు. దసరా పండుగను పురస్కరించుకొని శనివారం యాచారం మండల కేంద్రంలో ఉద్యమకారుడు, దళిత అవార్డు గ్రహీత జోగు యాదయ్యతో పాటు మరికొందరికి కొత్త దుస్తులు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగు యాదయ్య దళితుల్లో చైతన్యం కల్పిస్తూనే, మైనింగ్ జోన్ వ్యతిరేక పోరాటంలో, ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆయన చేసిన కృషి మర్చిపోలేమన్నారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి జోగు యాదయ్యకు గుర్తింపు వచ్చేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపురం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవారి నిమజ్జనోత్సవం



కటికపల్లిలో అమ్మవారిని ఊరేగింపుగా నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు



కందుకూరులో కొనసాగుతున్న అమ్మవారి ఊరేగింపు

కందుకూరు: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో నవరాత్రులు పూజలందుకున్న దుర్గమ్మను ఆదివారం సాయంత్రం ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. డప్పువాయిద్యాలు, కోలాటాలు, నృత్యాల నడుమ అమ్మవారి శోభాయాత్ర నిర్వహించారు. కాగా కందుకూరులో అమ్మవారి ముక్కుపుడకను వేలంలో రూ.46,500లకు నిమ్మ జంగారెడ్డి, పట్టుచీరను రూ.20వేలకు ఆకుల మల్లప్ప దక్కించుకున్నారు. కొత్తూర్‌లో అమ్మవారి ముక్కుపుడకతో పాటు లడ్డూను వేలంలో రూ.41వేలకు సాయిలుముదిరాజ్ దక్కించుకోగా, కలశం, చీరలు వడ్ల రాములు కైవసం చేసుకున్నాడు.



కొత్తూర్‌లో వేలంలో దక్కించుకున్న అమ్మవారి చీర, తదితర వస్తువులు



కందుకూరు చౌరస్తాలో అమ్మవారి ఊరేగింపు

ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు

వనస్థలిపురం: వనస్థలిపురం సచివాలయనగర్‌లోని పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. చివరిరోజు ఆదివారం సువర్ణ పుష్పార్చన, యాగశాలలో పంచ సూక్త హోమం, పరివార హోమం, మహాపూర్ణాహుతి, తిలకధారణ, చక్రస్నానం, కుంభ సంప్రోక్షణ, మహానివేదన, అన్నప్రసాద వితరణ, తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. పూజల్లో రంగినేని వెంకట్‌రావు, లక్ష్మయ్య, సత్యనారాయణ, జగదీశ్‌కుమార్, పాపారావు, సత్తయ్య, శ్రీధర్, రామలక్ష్మి, సాంబశివరావు, సునీల్‌కుమార్‌గౌడ్, వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

జనప్రియ హోమ్స్‌లో..

చింతలకుంట జనప్రియహోమ్స్‌లోని శ్రీ గోదా పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం నిత్యహోమం, పూర్ణాహుతి, పుష్పయాగం, ధ్వజావ రోహణం, ద్వాదశారాధన సస్తావరణములు, మహాదాశీర్వచనం, పండిత సన్మానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పీ.వీ.నర్సింహారావు, కార్యదర్శి కే.మహేష్‌బాబు, పవన్‌గుప్తా, దుర్గాప్రసాద్, మాచేశ్వరశాస్త్రి పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న భక్తులు

విజయనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

మొయినాబాద్: మండలంలోని విజయనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పాటి కృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం విజయనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాటి కృష్ణారెడ్డితో పాటు ప్రధాన కార్యదర్శిగా బొల్లించెరు నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులుగా కొండ తిరుపతిరెడ్డి, కొడంపల్లి సుధాకర్‌రెడ్డి, కార్యదర్శులుగా మెట్టు నరేశ్, భాను శ్రీశైలం, కోశాధికారిగా మాడి వీరారెడ్డి, సలహాదారులుగా మందడి సత్తిరెడ్డి, చింతల యాదయ్యసాగర్, పాటి పాపిరెడ్డి, మందడి వెంకట్‌రెడ్డి, పాటి మాధవరెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కాలనీలోని ప్రధాన సమస్యలైన తాగునీరు, పారిశుధ్యం, సెక్యూరిటీ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు.

ఉద్యమకారుల కృషి మరువలేనిది

యాచారం: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారుల పోరాటం, కృషి మరువలేనిదని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండరెడ్డి పేర్కొన్నారు. దసరా పండుగను పురస్కరించుకుని శనివారం యాచారం మండల కేంద్రంలో ఉద్యమకారుడు, దళిత అవార్డు గ్రహీత జోగు యాదయ్యతో పాటు మరికొందరికి కొత్త దుస్తులు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగు యాదయ్య దళితుల్లో చైతన్యం కల్పిస్తూనే, మైనింగ్ జోన్ వ్యతిరేక పోరాటంలో, ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆయన చేసిన కృషి మర్చిపోలేమన్నారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి జోగు యాదయ్యకు గుర్తింపు వచ్చేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపురం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
బి. కిరణ్‌కుమార్
9912220386